# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

గురువారం | 28 డిసెంబర్ 2023 | పేజీలు 9


వైసీపీలో మార్పు జరిగితే

## జీడీ నెల్లూరు పీఠం

# రాజేష్ కే

- రాజేష్ కు జీడి నెల్లూరు పై మంచిపట్టు

- అన్ని పార్టీ నాయకులు

ఉమ్మడిగా రాజేష్‌కు మద్దతు తెలిపే అవకాశం

- సీఎం సొంత సర్వేలోనూ రాజేష్ వైపే?

- ఆచి తూచి అడుగులు వేయనున్న వైసీపీ అధిష్టానం






చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ముఖ చిత్రం 2024 ఎన్నికల్లో మార్పులు, చేర్పులతో ఏర్పడనున్నట్లు పలువురు అంటున్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ రిజర్వ్ నియోజకవర్గంగా ఏర్పడినప్పటి నుండి రెండు పర్యాయా లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కలతూరు నారాయణస్వామి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు.

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ముఖ చిత్రం 2024 ఎన్నికల్లో మార్పులు, చేర్పులతో ఏర్పడనున్నట్లు పలువురు అంటున్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ రిజర్వ్ నియోజకవర్గంగా ఏర్పడినప్పటి నుండి రెండు పర్యాయాలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కలతూరు నారాయణస్వామి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. 2019 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనగంటి హరికృష్ణ దాదాపు 40000 పైచిలుకు ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అప్పటినుండి నియోజకవర్గంపై కన్నెత్తి చూడలేదన్న ప్రచారం తెలుగు తమ్ముళ్లు లో కొరతగా మిగిలిపోయింది. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీని అంతటిని గ్రహించి గంగాధర నెల్లూరుకు పాలసముద్రం మండలానికి చెందిన చిట్టిబాబు నాయుడునినియోజకవర్గ మిగతా 2లో...

8వ రోజుకు చేరిన సమగ్ర

## శిక్ష జేఏసీ సమ్మె

- మద్దతు పలికిన టిడిపి
- చంద్రబాబు అధికారంలోకి వస్తే న్యాయం చేస్తాం
- మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుచానూరు మేజర్ న్యూస్ :**
–బుధవారం జిల్లాలోని 34 మండలాల ఉద్యోగులు 8వ రోజు సమ్మెలో పాల్గొన్నారు. వివిధ రకాలైన నిరసన కార్యక్రమాలు శాంతియుతంగా తెలియజేశారు అదేవిధంగా తిరుపతి జిల్లా మండల విద్యాశాఖ అధికారుల సంఘం అధ్యక్షులు మిగతా 2లో...

ప్రతి కుటుంబం బాగుండలన్నదే

## ప్రధాని మోదీ ఆశయం

### పీయూష్ కుమార్

- ప్రజల జీవన ప్రమాణాలు మెరుగే లక్ష్యంగా కేంద్రం పథకాలు అమలు : జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి
- వికసిత భారత సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించిన కమిషనర్ హరిత



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
2047 నాటికి దేశంలోని 30 లక్షల కుటుంబాలు, 140 కోట్ల జనాభా బాగుండాలని, ఆ దశగా ప్రపంచ దేశాల్లో భారత్ ను ముందు వరుస లో నిలపాలన్నదే దేశ ప్రధాని మోదీ ఆశయమని అడిషనల్ సెక్రెటరీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీయూష్ మిగతా 2లో...



తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని

## ఏర్పాటు చేయడం

# తథ్యం

### డాక్టర్ థామస్

## పల్లెల్లో థామస్ కు బ్రహ్మారథం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
రానున్న శాసనసభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తధ్యమని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వి.యం థామస్ జోష్యం పలికారు. బుధవారం మండలంలోని బొమ్మేపల్లి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో మీ ఇంటికి థామస్ స్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి స్పందన లభిస్తోందని, ప్రతి పల్లెను పలకరించిన సమస్యలను చెబుతున్నారని దీనిని బట్టి వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమని ఆయన మండిపడ్డారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ప్రతి గడపకు వెళుతున్నానని, అక్కడి సమస్యలను వింటే మనసు తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు సైతం మిగతా 2లో...



## అద్వితీయం

## శ్రీపద్మావతి ఆవిర్భావ నృత్యరూపకం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
భారత కళాక్షేత్రంలో ఆధ్వర్యంలో బుధవారం మహతి కళాక్షేత్రంలో ప్రదర్శించిన శ్రీపద్మావతి అమ్మవారి ఆవిర్భావ జీవిత వృత్తాన్ని ఆవిష్కరిస్తూ కళాకారులు చేపట్టిన నృత్య రూపకం అద్వితీయంగా సాగి సభికులను అలరింపజేసింది. ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో కలియుగ వైకుంఠుడైన శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీపద్మావతి అమ్మవారి వైభవాన్ని తెలియజేస్తూ నృత్య కళోత్సవాలు చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీపద్మావతి అమ్మవారు ఆవిర్భావం నుంచి శ్రీనివాస పద్మావతి కల్యాణం వరకు కళాకారులు భరతనాట్య నృత్య రూపకంలో చక్కటి అభినయంతో నర్తించి ఆకట్టుకున్నారు. సుమారు 40 మంది కళాకారులు సన్నివేశానికి అనుగుణంగా అద్భుత సెట్టింగ్ల మధ్య శ్రీపద్మావతి ఆవిర్భావ ఘట్టం నృత్యాభినాయన్ని ప్రదర్శించి చూపరులను మైమరిపించారు. అనంతరం భారతకళాక్షేత్రం నిర్వాహకులు, నృత్యాచార్యులు ధనశ్రీ శ్రీనివాస్, ఎం.శ్రీనివాసరావు కళాకారులను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## మహిళా వర్సిటీలో అట్టహాసంగా వాలీబాల్ టోర్నమెంట్



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ (మహిళల) టోర్నమెంట్ బుదవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. మిగతా 2లో...



విసిగిపోయాం..!

## ఈ పాలన మాకొద్దు..!

- ప్రజాక్షేత్రంలో ప్రజలు ఏకరువు..!
- ఎన్నికలు కోసం ఎదురుచూపులు..
- టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**
వైసీపీ పాలనలో విసిగిపోయామని, ఈ పాలనా మాకొద్దు అని.. ప్రజలు ఏకరువు పెడుతున్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెం టరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. బుధవారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా మిగతా 2లో...

## వైసీపీలో మార్పు జరిగితే...

(మొదటిపేజీ తరువాయి)

సమన్వయకర్తగా నియమించారు. అప్పటినుండి హరికృష్ణ రాజకీయాలకు దూరంగా ఉంటు న్నారని సమాచారం. ఇక నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ తరఫున బలమైన నాయకుడిని ఎంపిక చేయాలన్న ఉద్దేశంతో కార్వేటి నగరం మండలానికి చెందిన డాక్టర్ థామస్ ను ఎంపిక చేసి నియోజకవర్గానికి బాధ్యతలు అప్పగించారు. అప్పటినుండి డాక్టర్ వైద్య వృత్తిలో సేవలు అందిస్తూ నియోజకవర్గానికి పరిమితమై తెలుగు తమ్ముళ్లకు అండగా ఉంటున్నారు. ఇక రాష్ట్రంలో మారిన పరిస్థితుల కారణంగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు పొత్తులు కుదుర్చుకోవ డంతో గంగాధర నెల్లూరులో రాజకీయం ఆసక్తిగా మారింది. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీకి కేటాయిస్తారని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ యుగంధర్ ఇప్పటికే ప్రచారాన్ని మొదలుపెట్టారు. దీనిని డాక్టర్ థామస్ పలు సమావేశాల్లో ఖండించారు. తనకు గంగాధర నెల్లూరు నియోజకవర్గం బాధ్యతలతో పాటు పార్టీ టికెట్ను కేటాయించినట్లు చెప్పారు. ఇదంతా ఒకతంగంగా నడుస్తున్నప్పటికీ వైసీపీలో రాజకీయ సమీకరణలు మారుతున్నట్లు ప్రచారాలు జో రందుకున్నాయి. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నారాయణస్వామిని మార్చితే తన కుమార్తె కృపా లక్ష్మికి టికెట్ ఇప్పించాలని గట్టి ప్రయత్నంలో డిప్యూటీ సీఎం ఉన్నారని సమాచారం.

**సీఎం వ్యక్తిగత సర్వేలో రాజేష్:**

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో మార్పులు జరిగితే పరిస్థితులు ఎలా ఉంటాయని పలు సర్వేలు జరిగాయి. వీటిలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, కుమార్తె కృపా లక్ష్మి, నూక తోటి రాజేష్ పేర్లను ఉచ్చరిస్తూ సర్వేలు జరిగాయని వైసిపి ముఖ్య నాయకులు తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. దీనితోపాటు సీఎం వ్యక్తిగత సర్వే లు నిర్వహించి సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తోంది. సర్వే ఆధారాలు నూక తోటి రాజేష్ కు అనుకూలంగా అందినట్లు వైసిపి ముఖ్య నాయకులు చర్చించుకుంటున్నారు. నూక తోటి రాజేష్ మాజీ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ గుమ్మడి కుతూహలమ్మ అక్క కుమారుడు. కుతూహలమ్మకు అన్ని విషయాల్లో చేదోడువాదోడుగా ఉంటూ తనకంటూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మంచిపట్టును నిలబెట్టుకున్నారని పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. రాజేష్ సౌమ్యుడని, అన్ని వర్గాల వారిని కలుపుకొని పోయే తత్వం ఉందని, గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైసీపీలో మార్పులు జరిగితే రాజేష్ కు అన్ని విధాలుగా అనుకూల పవనాలు ఏర్పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నూక తోటి రాజేష్ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన వైసిపి నాయకులతోపాటు, తెలుగుదేశం పార్టీ నాయకులతోను మంచి సంబంధాలు ఉండడంతో ఆయనకు టికెట్ కేటాయిస్తే రాజేష్ కు అనుకూలంగా ఏకపక్ష ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయని నియోజకవర్గంలోని పలువురు రచ్చబండల వద్ద చర్చించుకోవడం కోసమెరుపు. డిప్యూటీ సీఎం నారాయణస్వామిని కాదని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మార్పులు జరిగితేరాజేష్ కు తిరుగుండదని చర్చలు మొదలయ్యాయి. ఏది ఏమైనప్పటికీ గంగాధర నెల్లూరు వైసీపీ అభ్యర్థులు ప్రకటించే వరకు ఉత్కంఠను ఆపుకోవలసి ఉందని మేధావి వర్గం భావిస్తోంది

## ప్రతి కుటుంబం బాగుండలన్నదే....

(మొదటిపేజీ తరువాయి)

కుమార్ స్పష్టం చేశారు. జీవకోన సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పీయూష్ కుమార్ ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అతిధిలుగా పాల్గొన్నారు. ఈ సంధ్భంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభలో అతిథులు ప్రజలతో కమిషనర్ హరిత ప్రతిజ్ఞను చేయించారు. పీయూష్ కుమార్ మాట్లాడుతూ అర్హతగల ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశ్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాప్తంగా చేపట్టామన్నారు. జనవరి 26తో ఈ కార్యక్రమం ముగయనున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి సాధనలో ముందున్నదని డిబిటి ద్వార సంక్షేమ పథకాలు, పించన్లు, స్కాలర్ షిప్పులు, యు పి ఐ చెల్లింపులు, రైతులకు ఆర్థిక సహాయం, ఆరోగ్యం, ఇళ్ళ నిర్మాణాలు వంటివి మారుమూల గ్రామాల అబ్దిదారులకు చేరాలన్న లక్ష్యంతో ఈ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలందరూ బాగుపడాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లాలో నవంబరు 25న ప్రారంభించి జిల్లాలోని 373 గ్రామపంచాయతీలు, తిరుపతి నగరంలోని 21 డివిజన్లో ఇప్పటి వరకు విజయవంతంగా నిర్వహించామన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో తిరుపతి జిల్లాలో 59,181 మంది ప్రజలు హెల్త్ క్యాంప్ లకు హాజరై ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారని, పి.ఎం. కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా 1,52,000 మంది రైతులకు, పీ.ఎం. ఫసల్ బీమా యోజన ద్వారా 512 మందికి, పీ.ఎం. ఉజ్వల యోజన పథకం ద్వారా 3,222 మంది, పీ.ఎం. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 12,88,301 ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్య సేవలు 73,419 మంది లబ్ధి పొందారని వివరించారు. 1,06,598 మందికి పీ.ఎం. ముద్ర లోన్ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.956 కోట్లు లబ్దిపొందారని తెలిపారు. పి.ఎం. సురక్ష బీమా యోజన పథకం, అటల్ పెన్షన్ యోజన పథకం, స్టాండప్ ఇండియా పథకం వంటి పథకాలు, పీ.ఎం.విశ్వకర్మ పథకం, జలజీవన మిషన్, స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ పథకం వంటివి అమృత్ పథకాలు, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో విజయవంతంగా అమలు చేయబడుతున్నాయని వివరించారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ఎగ్జిబిషన్ స్టాల్స్ ను అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం సభా ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన ఎల్ఈడీల ద్వారా ప్రజలతో కలిసి అధికారులు ప్రధానమంత్రి మోదీ ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుకుని లబ్ది పొందిన లక్ష్మీ అశ్విని మల్లీశ్వరి మేఘన అభిప్రాయాలు తెలిపారు. అలాగే భరత నాట్యంతో సభికులను అలరించిన చిన్నారిని అతిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కార్పోరేషన్ అధికారులు, మహిళలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

30 న కాణిపాకంలో

## సంకట హర గణపతి వ్రతం

- సాయంత్రం భంగారు రథోత్సవం
- భక్తులు సద్వినియోగం చేసుకోవాలి
- ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో వెంకటేశు

**ఐరాల, మేజర్ న్యూస్:**

కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 30వ తేది శనివారం అత్యంత వైభవంగా ఉదయం. 10 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు రెండు బ్యాచ్ లుగా స్వామి వారి ఆస్థాన మండపంలో నిర్వహించే సంక టహర గణపతి వ్రతం లో పలువురు భక్తులు పూజలు చేసి ముక్కు బడులు తీర్చు కోవాలని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు విజ్ఞప్తి చేశారు. అలాగే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు బంగారు రథోత్సవం,వంటి కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని ఈ పూజలు నిర్వహించు కోవాలని వారు తెలిపారు. ఒక్కటికెట్ ధర 350 రూపాయలు ఒక్కటికెట్ కు ఒకరు అనుమతిస్తామని వారు స్పష్టంచేశారు. సంకటహర చతుర్థి ప్రతి నెల పూర్ణమి తరువాత వచ్చే చవితి రోజున భక్తులు సౌకర్యార్థం సంకట హర గణపతి వ్రతం నిర్వహించచడం అనువాయితిగా మారింది. అందులో 1.సంకట అనగా కష్టములు, 2.హర అనగా నసింప చేయునది,3. చతుర్థి అనగా,4 వ తిథి విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతీకారమైన తిధి కావున పర్వదినాన్ని పురష్కరించుకొని విద్య, ఉద్యోగం, వ్యాపారం,వివాహం, ఆరోగ్యం తదితర విషయాలలో కల్గునటు వంటి ఒడిదుడుకులను అధికమించటకు ఈసంకట హర గణపతి చతుర్థి వ్రతము ను పురాణంలో మహర్షులు తెలియజేసి యున్నారు. అటువంటి ఈవ్రతమును వినాయక డే స్వయంగా వెలిసిన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో చేసుకొంటే విద్యార్థులకు విద్య, ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు,మోక్షాదులకు మోక్షము, వ్యాపారిస్టులకు వ్యాపారము, ఉద్యోగ సమస్య ఉద్యోగం వంటి రెట్టింపు ఫలితములు కల్గును.కాబట్టి యావన్మాది భక్తాదులందురూ కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి సన్ని ధిలో నిర్వహించే సంకట హర చతుర్థి పర్వదిన్నాన్ని పురష్కరించుకొని సంకట హర గణపతి వ్రతం పూజా కార్యక్రమంలో పలువు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి ,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు కోరారు.

## జనసైనికుడికి నివాళులర్పించిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి, మేజర్న్యూస్ :**

తిరుపతి అర్బన్ మండలం తిరుమల నగర్ కు చెందిన జనసైనికుడు అజయ్ మ్రుతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్... అజయ్ మ్రుతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజయ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. జనసైనికుడి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

## తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని...

(మొదటిపేజీ తరువాయి)



లేవని, దీంతో రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికైన నారాయణస్వామి ప్రజలకు ఎటువంటి సేవలు చేస్తున్నారు అర్థం అవుతుందని ఆయన అన్నారు. 40 సంవత్సరాల క్రితం తాను చూసిన పూరి గుడిసెలే ప్రస్తుతం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో దర్శనమిస్తున్నాయని, ప్రతి ఒక్కరిని పలకరించిన సమస్యలే చెబుతున్నారని ఆయన అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని నూటికి 200 భాగాలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురువేస్తుందని దిమాను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 160 స్థానాలకు పైగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయడం ఖాయమని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ లభిస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎన్నారై కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామసాని లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు చెంగల్రాయిరెడ్డి, రాజశేఖర్ వర్మ, చక్రి, గుండయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళా వర్సిటీలో...

(మొదటిపేజీ తరువాయి)

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ (మహిళల) టోర్నమెంట్ నిర్వహణకు మహిళా విశ్వవిద్యాలయం వేదికైంది. 31 వరకు జరిగే ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో దక్షిణ భారతదేశం నుండి 89 విశ్వవిద్యాలయాలు పాల్గొన్నాయి. ప్రతి జట్టులో 12 మంది ఆటగాళ్ళు 1 కోచ్ 1 మేనేజర్,1 అటెండర్లు ఉన్నారు, మొత్తం కలిసి 1068 మంది ఆటగాళ్ళు పాల్గొంటున్నారు. 267 మంది సభ్యులతో కలిసి ఉన్నారు. ఈ క్రీడల శాఖ మంత్రి ఆర్ కె రోజా ముఖ్య అతిథులుగా పాల్గొని టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజనీ మాట్లాడుతూ ఈ టోర్నీలో భారీ సంఖ్యలో మహిళా క్రీడాకారులు పాల్గొన్నారని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటే జిల్లా రాష్ట్రము దేశము అభివృద్ధిలో నడుస్తుందన్నారు. ఈ టోర్నీలో క్రీడాకారిణిల శారీరక పరాక్రమం చూపించడమే కాకుండా ఐక్యత, స్నేహాలు ఏర్పడుతాయని అన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందుకు నిదర్శనమే ఆడుదాం ఆంధ్ర అన్నారు.

ఈ టోర్నమెంట్ డీన్స్, విభాగాధిపతులు, టీచింగ్, నాన్-టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు టోర్నమెంట్ కు హాజరయ్యారు.

## విసిగిపోయాం..!

చంద్రగిరి పట్టణం, దాసరి వీధిలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పులివర్తి సుధారెడ్డి ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. వైసీపీ అరాచక పాలనతో ప్రతి ఒక్కరూ విసిగిపోయారని.. మరో మూడు నెలలు అందరూ ఓపిక పడితే టీడీపీ ప్రభుత్వం వస్తుందని పులివర్తి సుధారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, అరాచకాల వల్ల ప్రజలు, యువత ఆగ్రహంగా ఉన్నారని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు రాక, జీవనోపాధి దొరకక రోజురోజుకి నిరుత్సాహ పడుతున్నారని గుర్తు చేశారు. చంద్రగిరిలో టీడీపీ నాయకులపై, ఇతర పార్టీల కార్యకర్తలపై వైసీపీ గంజాయి బ్యాచ్ లు నిరంతరంగా దాడులు చేస్తున్న పోలీసులు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని తన సొంత కంపెనీల మార్చేసి వనరులను దోచేసారని ఆమె తెలిపారు. ఉద్యోగాలు లేక, ఉన్న ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు.

## 8వ రోజుకు చేరిన సమగ్ర...

(మొదటిపేజీ తరువాయి)

టి లక్ష్మీపతి రాష్ట్ర ఎంఈఓల సంఘం అధ్యక్షులు బాబ్జి అలాగే ఎర్ర వారి పాలెం మండలం విద్యాశాఖ అధికారి బాల సుబ్రహ్మణ్యం ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి వారి యొక్క సంపూర్ణమైన మద్దతును ఎస్ఎస్సి ఉద్యోగులకు అందజేశారు. క్షేత్రస్థాయిలో మీకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా కల్పిస్తామని తెలియజేశారు అదేవిధంగా వారు వంతుగా స్వచ్ఛందంగా ఎస్ఎస్సి ఉద్యోగులకు రాష్ట్ర ఎంఏఓ సంఘం అధ్యక్షులు బాబ్జి 5000 రూపాయలు అదేవిధంగా జిల్లా మండల విద్యాశాఖ అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి 5000 అదేవిధంగా ఎర్ర వారి పాలెం మండల విద్యాశాఖ అధికారి వారి మండలంలోని ఎస్టియు ఆధ్వర్యంలో వారి మండలం తరఫున ఐదువేల రూపాయలను ఎస్ఎస్సి ఉద్యోగులకు విరాళాలను అందజేశారు. అదేవిధంగా తిరుపతి మాజీ శాసనసభ సభ్యురాలు సుగుణమ్మ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు చేయుచున్న సమ్మె ప్రాంతానికి చేరుకుని వారికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలను మద్దతుని తెలియజేస్తూ రేపటి రోజు మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో మీరిచ్చిన వినతి పత్రాన్ని చంద్రబాబు నాయుడుకి అందజేస్తూ మీ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ దీక్ష ప్రాంతానికి చేరుకొని వారి సంఘీభావాన్ని తెలియజేస్తూ ఎస్ఎస్సి ఉద్యోగులందరికీ మధ్యాహ్నం భోజనం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఏ ఉద్యోగ సంఘ నాయకులు మరియు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు నాయుడు మూడు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటన



తెలుగుదేశం పార్టీ గుడిపల్లి మండల అధ్యక్షులు బాబు నాయుడు

**గుడిపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కుప్పం స్థానిక ఎమ్మెల్యే నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గ పర్యటన నిమిత్తం గురువారం నాడు రానున్నారు. నియోజకవర్గం లో చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటన ఖరారు అయినట్లు గుడుపల్లి మండల అధ్యక్షులు బాబు నాయుడు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు కర్ణాటక రాష్ట్రం మీదుగా రోడ్డు మార్గంలో గుడిపల్లి మండలం బిసానత్తం గ్రామం చేరుకుంటారని అక్కడి నుండి ఆయన పర్యటన ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం గుడిపల్లి మండల కేంద్రమైన గుడిపల్లి లో బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తమ ప్రియతమ నాయకుడు కుప్పం ముద్దుబిడ్డ అయినా నారా చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటన మునుపెన్నడూ జరగని విధంగా ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త, అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని బాబు పర్యటనను విజయవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## ఘనంగా బీసీ నాగరాజు జన్మదిన వేడుకలు



**గుడిపల్లి, మేజర్న్యూస్:** కుప్పం బీసీఎన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత బిసి నాగరాజు జన్మదిన వేడుకలు బుధవారం నాడు బీసీఎన్ విద్యాసంస్థలు మరియు చారిటబుల్ ట్రస్ట్ వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ సునీల్ రాజ్ మరియు సీఈవో సాగర్ రాజ్ వారి సహకారంతో గుడిపల్లి మండలంలోని కస్తూరిబా పాఠశాల కు వాటర్ గీజర్, కుట్టుమిషన్ మరియు పరీక్ష సామాగ్రిని వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ తమ తండ్రిగారైన బిసి నాగరాజు జన్మదిన వేడుకలను ప్రతి ఏటా సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే తమ బిసియన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కస్తూరి పాఠశాల విద్యార్థినిలకు వీటిని వితరణ చేయడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా బీసీ నాగరాజు మాట్లాడుతూ తమ విద్యాసంస్థల ద్వారాను తమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము ఎప్పుడు ముందుంటామని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా చదువుల్లో రాణించి పాఠశాలకు అదే విధంగా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడారు. తమకు ఇంతటి సహాయ సహకారాలు అందించిన బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బిసి నాగరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ తమకు ఈ సహాయాన్ని అందించడానికి శ్రీకారం చుట్టిన లయన్స్ క్లబ్ కు పాఠశాల ఎస్ ఓ మాధవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ డా.ఎ. మహేష్, క్లబ్ సభ్యులు ప్రసాద్, పీజీ సెల్వం, చరణ్, లెనిన్, శివ, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, డిగ్రీ కళాశాల సిబ్బంది, లియో ఫ్యూచర్ క్లబ్ సభ్యులు, కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# అర్హత గల జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరుకు చర్యలు

**జర్నలిస్టుల ఇంటి పట్టాల కొరకు 2024 జనవరి 6 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్**

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రెడిటేషన్ కలిగిన జర్నలిస్టులలో అర్హులందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరుకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించగా.. జిల్లా సచివాలయం నుండి డిఆర్ఓ ఎన్.రాజశేఖర్,చిత్తూరు ఆర్డిఓ చిన్నయ్య, జిల్లా లాండ్స్ అండ్ సర్వే సహాయ సంచాలకులు గౌస్ భాష, డిఐపిఆర్ఓ బి.పద్మజ,చిత్తూరు, గుడిపాల తహసీల్దార్లు మురళీమోహన్, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ 2023 సం.లో అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరుకు ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని,



అర్హత గల జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరుకు చర్యలు వలసిందిగా అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న డి ఆర్ ఓ రాజశేఖర్

చిత్తూరు జిల్లాకు ఆన్ లైన్ ద్వారా ఇప్పటి వరకు 195 దరఖాస్తులు అందాయని, అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, కనీసం 5 సంవత్సరాలు జర్నలిస్టుగా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వారి కార్యాలయ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి ఇప్పటివరకు 195 మంది జర్నలిస్టుల జాబితా జిల్లాకు అందిందన్నారు. తదుపరి వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ముగ్గురు జర్నలిస్టులు సభ్యులుగా, డిఐపిఆర్ఓ కన్వీనర్ గా జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీ ఏర్పాటయిందని తెలిపారు. ఈ కమిటీ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించిందని తెలిపారు. 2024 జనవరి 6వ తేదీతో ఆన్ లైన్ లో దరఖాస్తు కు గడువు ముగుస్తున్నందున జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.కమిటీ సమావేశం అనంతరం చిత్తూరు ప్రెస్ క్లబ్ సెక్రెటరీ అశోక్ కుమార్, సభ్యులు, పాత్రికేయులు ఇంటి పట్టాల మంజూరుకు సంబంధించిన అంశాలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.

## శాస్త్రీయ పద్ధతులతో మామిడిలో అధిక దిగుబడి



**పెనుమూరు మేజర్ న్యూస్**

శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా మామిడిలో అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం పెనుమూరు మామిడి లో పూత నుండి కోత వరకు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కోతానంతరం పూతకు కాతకు అధిక దిగుబడికి, నాణ్యమైన మామిడికి శాస్త్రీయ పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు .నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, కొమ్మల కత్తిరింపులు వంటివి సకాలంలో చేసినప్పుడే నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో మామిడి శాస్త్రవేత్త డాక్టర్ శేష కిరణ్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు మందుల పిచికారి చేయాలని సూచించారు. అధిక వర్షాలు ఉన్నప్పుడు, వర్షాభావ పరిస్థితులప్పుడు రైతులు శాస్త్రవేత్తలను సంప్రదించి యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. విచ్చలవిడిగా మందులు పిచికారి చేయడం వలన నాణ్యత లేని మందులు పిచికారి చేయడం వలన రైతులకు ఖర్చులు పెరగడమే కాకుండా దిగుబడి మీద దుష్ప్రభావం చూపుతోందని తెలిపారు. పండు ఈగ నివారణకు ట్రాప్స్ పెట్టడం కాయ నాణ్యత కోసం కవర్లు కట్టడం శాస్త్రీయ పద్ధతులతో కాయ కోయడం వంటి జాగ్రత్తలు రైతులు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారులు వింధ్య, జ్ఞాన శేఖర్ రైతు ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్షులు జగన్నాథరెడ్డి ,రమణయ్య నాయుడు, హరి కృష్ణారెడ్డి చిన్న స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల హాజరు పై ఆకస్మికంగా తనిఖీ

**- నగర కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగర పాలక పరిధిలో కొంగారెడ్డిపల్లి మస్టర్ కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుల హాజరును నగర కమిషనర్ డా. జె అరుణ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మస్టర్ కేంద్రంలో 6, 9, 10, 11 వార్డులకు సంబంధించిన పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదు, విధులకు హాజరైన పారిశుద్ధ్య కార్మికులు, రిజిస్టర్లో నమోదైన వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు సీడీఎంఏ ఆదేశాల మేరకు మస్టర్ కేంద్రాల వద్ద కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై అధికారులు, వార్డు పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శులతో సమీక్షించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. ప్రధాన రహదారులు, వీధులు శుభ్రంగా ఉంచాలని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. కాలువల్లో పూడికతీత పనులను క్రమం తప్పకుండా జరగాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



## కుప్పం తెలుగు దేశం నాయకుణ్ణి పరామర్శించిన జి జే యం



ప్రమాదం లో గాయపడిన త్రిలోక్ ను పరామర్శించిన గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**

గత కొద్ది రోజుల క్రితం కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు త్రిలోక్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే ఇందులో భాగంగా బెంగుళూరులో చికిత్స పొంది బెంగుళూరు నగరం లో వారి స్వగృహంలో ఉన్న త్రిలోక్ ను జి జే యం పరామర్శించరు. అనంతరం గురువారం త్రిలోక్ ను వాటి స్వగృహం లో పరామర్శించడానికి వస్తున్న మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి ఏర్పాటు చేస్తూన్న జి జె యం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మెన్,తెలుగుదేశం పార్టీ చిత్తూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు గురజాల జగన్ మోహన్.

## జిజెయం అధ్వర్యంలో ఓం శక్తి భక్తులకు ఉచిత బస్సు ప్రయాణం



మేల్ మల్లతూర్ వెళుతున్న ఓం శక్తి భక్తుల కోసం ఉచిత బస్సు ను ఏర్పాటు చేసిన జి జే యం చారిటబుల్ ట్రస్ట్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**

నియోజక వర్గం లో ఓం శక్తి మాల ధరించి మేల్ మల్ల తూర్ వెళ్లి మొక్కు చెల్లించుకునే భక్తుల కోసం జి జే యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యం తో పాటు వారికి చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని జీ జే యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ తెలిపారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- 30 లక్షల విలువ గల 520 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం
- రెండు కార్లు స్వాధీనం - అరు మంది అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్
- జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాత్రి వేళలలో తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలకు బ్యాంకు దొంగతనాలకు పాల్పడుతున్న 6 మంది మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పలమనేరు పోలీసులు అరెస్ట్ చేశారని జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం చిత్తూరు నగరంలోని స్థానిక పోలీస్ అతిధి భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిధితులను హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గం పరిధిలో జరిగినటువంటి దొంగతనాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులలో భాగంగా డిఎస్పి ఎన్.సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లాలోని పోలీసులను 4 బృందాలుగా ఏర్పరిచి ఇతర రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, తమిళనాడు అంతట వారి కోసం విచారణ జరిపించగా కేవలం ఇళ్ళలోనే కాకుండా బ్యాంకు దోపిడిలు కూడా చేసేవారని నిర్ధారణకు వచ్చారు. బుధవారం ఉదయం రాబడిన సమాచారం మేరకు పుంగనూరు ఎస్.ఐ సుకుమార్ సిబ్బంది పలమనేరు, గంగవరం ఫ్లైఓవర్ దగ్గర మోస్ట్ వాంటెడ్ అయిన ఆరుగురు అంతర్రాష్ట్ర దొంగలైన రమేష్, గోవిందరాజు, శ్రీనివాసులను, గవియప్ప, గణేష్, అశ్వత్ నారాయణను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 30 లక్షలు విలువ గల 520 గ్రాముల బంగారు ఆభరణాలను 5 లక్షలు విలువ గల రెండు కార్లను స్వాదీనం చేసుకున్నారు. వారిని విచారించగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలలో రాత్రి సమయాలలో తాళం వేసిన ఇళ్ళను లక్ష్యంగా ఎంచుకొని తాళాలు పగలుకొట్టి ఇళ్ళల్లోకి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడేవారమని తమ ముఠాకు నాయకుడైన రమేష్ కర్ణాటక, తమిళనాడు కేరళ రాష్ట్రాలలో బ్యాంకు దొంగతనాలకు పాల్పడేవాడని విచారణలో తెలియజేసారు. ఈ ముఠా దొంగతనం చేసిన తరువాత బంగారాన్ని రమేష్, శ్రీనివాసులు వారి వారి బంధువులకు ఇచ్చి ముత్తుట్ ఫైనాన్సు అట్టిక గోల్డ్ కంపెనీ నందు అమ్మేసి సొమ్ము చేసుకునేవారని విచారణలో తెలియజేసారు. వీరిలో ముఠా నాయకుడైన ఎస్.రమేష్, 51 సం., తండ్రి శివమూర్తప్ప, చిక్కెన్నూర్ గ్రామం, దావనగిరి జిల్లా, కర్నాటక రాష్ట్రం ఇతని పై కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కేరళలో సుమారు 50 పైగా కేసులు ఉండగా ఆర్.గోవిందరాజు అలియాస్ గోవిందు, 35సం., తండ్రి లేట్ రామయ్య, హొసూర్, తమిళనాడు రాష్ట్రం ఇతని పై తమిళనాడు ఆంధ్రప్రదేశ్లో సుమారు 20 పైగా కేసులు ఉన్నవి. ఎస్.శ్రీనివాసులు, 37 సం. తండ్రి సుబ్రమని, హొసూర్, తమిళనాడు రాష్ట్రం ఇతని పై కర్ణాటక, తమిళనాడు ఆంధ్రప్రదేశ్లో సుమారు 25 కేసులు ఉన్నవి,సి.గవియప్ప, 41 సం. తండ్రి లేట్ చంద్రప్ప, చిత్రదుర్గ జిల్లా, కర్ణాటక రాష్ట్రం. ఇతని పై కర్ణాటక, తమిళనాడు ఆంధ్రప్రదేశ్లో సుమారు 35 కేసులు ఉన్నవి,బి.కె. గణేష్, 38 సం., తండ్రి కృష్ణప్ప, చిత్రదుర్గ జిల్లా, కర్ణాటక రాష్ట్రం ఇతని పై కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్లో సుమారు 15 కేసులు ఉన్నవి, అశ్వత్ నారాయణ, 34 సం. తండ్రి లక్ష్మణ, చిత్రదుర్గ జిల్లా, కర్ణాటక రాష్ట్రం.ఇతని పై కర్ణాటక, తమిళనాడు ఆంధ్రప్రదేశ్లో సుమారు 15 కేసులు ఉన్నగా ఇతర రాష్ట్రాలలో కూడా మోస్ట్ వాంటెడ్ అయిన రమేష్ అతని అనుచరులను ఎంతో చాకచక్యంగా అరెస్ట్ చేసిన పలమనేరు సబ్-డివిజన్ పోలీసులను జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డ్ సర్టిఫికెట్స్ తో అభినందించారు.






అరెస్ట్ చేసిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను మీడియా ముందు హాజరు పరిచిన పోలీసులు. ప్రతిభ కనబరిచిన పోలీసులకు రికార్డును అందిస్తున్న జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి

## "పులివర్తి నాని"ని సన్మానించిన..మేషాక్



పులివర్తి నానిని సన్మానించిన చిత్తూరు టీడీపీ నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు పులివర్తి నానిని జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్ క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చిత్తూరు నగరంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం పుష్ప గుచ్ఛం అందించి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యాలయ కార్యదర్శి పాలూరు మోహన్‌రాజ్, మాజీ ఎంపీపీ జయచంద్రనాయుడు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు శశికర్‌బాబు, కార్పొరేటర్ అశోక్, నాయకులు కందస్వామి, ప్రభుతేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడు, నిస్వార్ధ నాయకుడు ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయనందరెడ్డి

- ఎంపీటీసీ హరిప్రసాద్ వెల్లడి



**గుడిపాల, మేజర్ న్యూస్ :** గుడిపాల మండల కేంద్రంలో వైసీపీ పార్టీ పార్టీ కార్యాలయం నందు సీనియర్ నేత కుప్పగాన పల్లి సర్పంచ్ మధుసూదన్ రాయల్, సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ,హరి ప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భంగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి హరి ప్రసాద్ మాట్లాడుతూ నీ స్వార్ధ బలమైన నాయకత్వానికి మద్దతు పలుకుతూ గుడిపాల మండల విజయానంద రెడ్డి అభిమానులు గోడ పత్రికలను ఆవిష్కరించి, ప్రతి ఒక్క ఇంటికి పంపిణీ చేయడం జరిగింది. ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచే మన ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల కష్టాలలో తోడుగా ఉండాలని ఎంపీటీసీ హరిప్రసాద్ సూచించారు. ప్రజా సేవకుడు, ప్రజల ధాత ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి అని కొనేయాడారు .ఈ కార్యక్రమంలో మధుసూదన్ రాయల్, మధుసూదన్ రెడ్డి, హరి ప్రసాద్ చౌదరి, ఎంపిటిసి చిట్టిబాబు ,సర్పంచ్, రమేష్ గోపి, నవీన్ ,మాజీ సర్పంచుల, రవి యాదవ్ నాయకులు రాము కృష్ణమూర్తి యాదవ్, నిత్య, సెల్వం ,దినేష్, భాష సతీష్ పాల్గొన్నారు.

## ఏపీటిఎఫ్ క్యాలెండరు, డైరీ ఆవిష్కరణ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం 2024 సంవత్సరం క్యాలెండర్, డైరీని జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు బుధ వారం ఆయన ఛాంబర్ నందు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ పి టి ఎఫ్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో విద్యాశాఖ కు మీ సంఘం సహకారం అందించాలని కోరారు, ఈ సందర్భంగా నూతన జిల్లా ఏ పీ టి ఎఫ్ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు గోపినాథ్ డి ఈ ఓ పరిచయం చేశారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్, నాయకులు అఫ్జల్, శివశంకర్, జగదీష్, వేణు, బాలసుబ్రమణ్య%శీ%, లక్షిపతి, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ సమావేశం

**గుడిపాల మేజర్ న్యూస్**

గుడిపాల మండల కేంద్రంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు ఈ సభా సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలని అధికారులకు సూచించారు జగనన్న కాలనీలపై అధికారుల ద్వారా ఆరా తీశారు జగనన్న ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని చర్యలు చేపట్టాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా విద్యుత్ సమస్య లేకుండా చూడాలని సంబంధించిన అధికారులకు సూచించారు గ్రామాల అభివృద్ధి ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి ఉంటుందని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి ,జెడ్పి వైస్ చైర్మన్ రమ్య, తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి, సచివాల కన్వీనర్ సాయి, వైసిపి యూత్ ప్రెసిడెంట్ శింబు, సర్పంచ్ రజనీకాంత్ ,మరియు సచివాలయాల ఉద్యోగులు ,విద్యుత్ శాఖ అధికారులు, హౌసింగ్ ఏఈ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

**గుడిపాల, మేజర్ న్యూస్:**
గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 164వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది పేద ప్రజ లు కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. అన్నా క్యాంటీన్ భోజన వితరణ వడ్లమూడి చంద్రశేఖర్ నాయుడు డెవలప్మెంట్ బెంగళూరు వాస్తవులచే భోజన విస్తరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, హైజాక్, విజయభాస్కర్ నాయుడు, బాల, గజేంద్ర, కుప్ప స్వామి, హేతురాజులు నాయుడు ,కార్యదర్శి కిట్టు , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆలయ బోర్డు కమిటీలో దళితులకు అవకాశం కల్పించాలి..?

- దళితులపై చిన్న చూపేందుకు?
- నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకుడు రాజా డిమాండ్

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తాళంబేడు, చింతలగుంట, దిగువమాసాపల్లి గ్రామ పంచాయతీ సమీపంలో గోవిందరాజు గుట్టలో ఇటీవల శ్రీవారి పాదముద్ర ప్రత్యక్షమైందని చిత్తూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు రాజా పేర్కొన్నారు. ఈసందర్భంగా చిత్తూరు రూరల్ మండల టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు రూరల్ మండలంలోని తాళంబేడు పంచాయతీ టి.వేనపల్లె సమీపంలోని ఓ గుట్ట ఉంది. ఆ గుట్టను అందరూ గోవిందరాజుల గుట్ట అని పిలుస్తుంటారు. కొన్ని రోజుల క్రితం ఆ గుట్టలో శ్రీవారి పాద ముద్రలు దర్శనమిచ్చింది. దీనితో చిత్తూరు-తచ్చూరు హైవే కాంట్రాక్టర్ మట్టి కోసం ఈ గుట్ట సమీపంలో పనులు చేస్తున్నారు. ఇదే సమయంలో స్థానికులు కూడా ఆ మట్టి పనులను పరిశీలించేందుకు అక్కడకు వెళ్లారు. ఈక్రమంలో మట్టి తవ్వుతుండగా శ్రీవారి పాద ముద్ర కనిపించింది. దీంతో ఆ గుట్టలో శ్రీవారి పాదముద్ర ఉందంటూ స్థానికులు ఆ గుట్టకు నామాలు దిద్ది పూజలు చేశారు. ప్రస్తుతం ఈ గుట్టపై గుడిని నిర్మించేందుకు నిర్ణయించారు. పరిసర గ్రామ పెద్దలు కలసి ఒక బోర్డు ఏర్పాటు చేసి రిజిస్టర్ చేయాలని నిర్ణయించారు. కానీ ఆలయ బోర్డు కమిటీలో దళితులను ఎవరిని నియమించడం లేదని తెలిసినది. అయితే చట్టం ప్రకారం దళితులకు కూడా అవకాశం కల్పించాలి. కావున పరిసర గ్రామ పెద్దలు వీటిని గుర్తించి దళితులకు కూడా అవకాశం కల్పించాలని టీడీపీ నాయకులు విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజా, పచ్చనపల్లి శశికర్ బాబు, టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, గువ్వకల్లు కందస్వామి, ముత్తుకూరు మేషాక్ తదితరులు పాల్గొన్నారు.



రూరల్ మండలం గోవిందరాజు గుట్టపై పత్యక్షమైన శ్రీవారి పాదముద్రలు (ఫైల్ ఫోటో)



చిత్తూరు రూరల్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## తిమ్మోజిపల్లి జ్యోతమ్మ రెండవ వర్ధంతి వేడుకలు

**బంగారుపాళ్యం మేజర్ న్యూస్**





బంగారుపాలెం మండలకేంద్రం లో నీ. తీమ్మోజీపల్లి గ్రామానికి చెందిన జ్యోతమ్మ రెండవ వర్ధంతి వేడుకలు మాధవుని తోపు కృష్ణుని ఆలయం నందు బుధవారం విజయా రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో ఆమె పేరిట పూజా కార్యక్రమాలు నిర్వహించి అర్చనలు చేసికార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తదుపరి అక్కడికి చేరుకున్న వారికి సుమారు 200 మందికి పైగా బుధవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఆమె పేరిట బహుమతులను అక్కడికి చేరుకున్న వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి శిరీష అంబికా చాందిని అవినాష్ మోనేష్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు

## కాణిపాకం గణనాధుని హుండీ ఆదాయం రూ:1 కోటి 78 లక్షలు



**ఐరాల, (మేజర్ న్యూస్ )**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలో బుధవారం ఉదయం లెక్కించగా 1,78 40,869 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ట్రస్టుబోర్డు చైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు తెలిపారు. అందులో బంగారు 56 గ్రాములు, వెండి 4కిలోల 570 గ్రాములు ,గో సంరక్షణ హుండీ ద్వారా 11,284 రూపాయలు, యు ఎస్ ఏ 853 డాలర్లు, ఆస్ట్రేలియా 340 డాలర్లు, ఇంగ్లాండ్ 500 పౌండ్స్,యు ఏ ఇ 5 ధీరామ్స్, సింగపూర్ 5డాలర్లు, మలేషియా, వంటి ఆదాయం 21 రోజులకు వచ్చినట్లు వారు వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎఈఓ లు ఎస్ వి కృష్ణా రెడ్డి, రవీంద్ర బాబు,విద్యాసాగర్ రెడ్డి, ధనంజయ,సూపర్ డెంట్లు,కోదండపాణి, శ్రీధర్ బాబు, ఆలయ సిబ్బంది తోపాటు కాణిపాకం యూనియన్ బ్యాంక్ శాఖ అధికార్లు పాల్గొన్నార ని ఆలయ ట్రస్టుబోర్డు చైర్మెన్, ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు పేర్కొన్నారు.

## అంగన్వాడి వర్కర్లకు సంఘీభావం తెలిపిన పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ



**వి.కోట మేజర్ న్యూస్**

వి.కోట జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఎన్నో నెరవేర్చాడని మీకు ఇచ్చిన హామీలు కూడా కొన్ని నెరవేర్చాడని .. ఇంకా మీ డిమాండ్లను కూడా త్వరలో పరిష్కరిస్తాడని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వలో స్వేచ్ఛగా దీక్షలు చేసుకోవడానికి కూడా వీలు లేకుండా మీపై గుర్రాలతో వాటర్ గన్నులతో కొట్టించారని అన్నారు.పలమనేరు శాసనసభ్యులు యన్.వెంకటే గౌడ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అంగన్వాడి వర్కర్లకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛగా మీ యొక్క కష్టాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసుకునే విధంగా చూస్తున్నారని అన్నారు..మీరు అత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని అంగన్వాడి వర్కర్లకు తెలియజేశారు.

## ఘనంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**వి.కోట మేజర్ న్యూస్**





వి.కోట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా-ఇది అందరి ఆట ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలమనేరు శాసన సభ సభ్యులు యన్. వెంకటే గౌడ మాట్లాడుతూ ఈరోజు నుండి దాదాపు 47రోజులపాటు గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించే ఆడుదాం ఆంధ్రా వలన క్రీడాకారులకు ఆహ్లాదాన్ని పంచడమే కాకుండా వారి ప్రతిభను చూపడానికి గొప్ప అవకాశమని,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ప్రతిష్టాత్మక నిర్ణయంతో వి.కోట మండలంలో ఇప్పటిదాకా దాదాపు 2,973మంది క్రీడాకారులు రిజిస్టర్ చేసుకున్నారని,ఇందులో పురుషులు2,491 మంది మహిళలు 483 మంది రిజిస్టర్ చేసుకున్నారు,ఈ గొప్ప ఆలోచన వలన రాష్ట్రంలోని మహిళలు ముందుకు వచ్చి వారిలోని క్రీడా ప్రతిభను చాటడానికి,గొప్ప సదవకాశమని,దీనివల్ల క్రీడా ప్రతిభను వెలికితీయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ 12 కోట్లకు పైగా నగదు బహుమతులు,మరెన్నో బహుమతులను అందించి వారికి ప్రోత్సాహకంగా నిలుస్తున్నారని తెలియజేస్తూ, క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్డీవో మనోజ్,రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు,యం.పి.పి కె.యువరాజు,మండల కన్వీనర్ ఏపీ.ఆర్.డి.సి డైరెక్టర్ డి.ఆర్.బాలగురునాథ్, వైస్.యం.పి.పి తమిమ్ ఖాన్, వైస్ సర్పంచ్ అక్మల్, సింగల్ విండో డైరెక్టర్ గోపిరెడ్డి,దవనంభక్త, యన్.వి.జి. టీం సభ్యులు, మండల నాయకులు, ప్లేయర్లు,అధికారులు పాల్గొనడం జరిగింది.

## నువ్వు చెప్పిన మాట ఏంటి

### ఇప్పుడు చెప్తున్న మాట ఏంటి అమరనాథ్ రెడ్డి

**వి.కోట మేజర్ న్యూస్**



వి.కోట పెద్దపంజాణి మండలం చిన్నేపల్లికి నువ్వు రోడ్డు శాంక్షన్ చేసావా?కొంచెమైనా సిగ్గుండాలి చెప్పుకోవడానికి నేను నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలు తిరిగినప్పుడు చిన్నేపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరికను తీర్చడానికి ఆ గ్రామ రహదారిని 29-08-2023 వ తేదీనా నేనేనయా శాంక్షన్ చేపించింది.నువ్వు విసిరిన సవాల్ ను స్వీకరించా డేట్,టైమ్,ప్లేస్ చెప్పమని చెప్పా,అది చెప్పకుండ వేరే విషయాలు మాట్లాడుతావా? దమ్ము ధైర్యం, శక్తి ఉన్నవాళ్లే సవాల్ విసిరాలి అయినా ఇది నీకు ఆనవాయితేగా సవాల్ విసరడం దానికి ప్రతిస్పందన ఇవ్వకపోవడం ఒక వి.కోట మండలంలోనే కాదు పలమనేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల,రైతుల, విద్యార్థుల అవసరాలైన పనులు పూర్తి చేసే బాధ్యత నాదయ్యా.ఈ నాలుగున్నరేళ్లు బయటికి రాని నువ్వు ఇప్పుడొచ్చి పనికిమాలిన మాటలు మాటలు మాట్లాడుతున్నావ్ ఖబడ్దార్.నువ్వు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఓటమి పాలవ్వడం ఖాయమని భావించినా టికెట్ గురించి మాట్లాడుతున్నావ్ ధీనికన్నా పిరికిపంద పని ఇంకోటి ఉండదు అమరనాథ్ రెడ్డి.నియోజకవర్గ ప్రజలకు ఒక చిన్నేపల్లి రోడ్డు విషయంలోనే ఇంకా బాగా అర్థమైపోతుంది నువ్వు జగమెరిగిన అబద్ధాల కోరని, జిత్తుల మారిన రాజకీయ ఊసరవెల్లివి,ఏ వానుకు ఆగోడుగు అని ఎద్దేవా చేశాడు ఈ కార్యక్రమంలో యం.పి.పి.యువరాజు,రాష్ట్ర కార్యదర్శి పి.యన్. నాగరాజు, మండల కన్వీనర్ డి.ఆర్.బాలగురు నాథ్, సింగల్ విండో డైరెక్టర్ గోపిరెడ్డి, వైస్ యం.పి.పి.తమిమ్ ఖాన్, మైనారిటీ నాయకులు షామీర్ భాయ్, మండల సచివాలయ కన్వీనర్ కిషోర్ గౌడ, యన్.వి.జి టీం సభ్యులు సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ ఉదయ్ కుమార్, సోషల్ మీడియా మండల కన్వీనర్ శివ, కృష్ణ,అశోక్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## క్లైమ్ లు, అబ్జెక్షన్ పరిష్కారంలో ప్రత్యేక దృష్టి పెట్టండి

### ఈ నెల 9 వరకు వచ్చిన క్లైమ్ లను జాగ్రత్తగా పరిశీలించాలి : జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**తిరుపతి, మేజర్ న్యూస్ :**



ప్రత్యేక ఓటర్లు జాబితా సవరణ కార్యక్రమం - 2024 భాగంగా ఓటర్లు జాబితాను సంబంధించిన క్లెయిమ్స్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఈ ఆర్ ఓ లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఛాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో , ఈఆర్ఓలతో, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తో కలసి సమావేశమయ్యాప్రత్యేక ఓటర్లు జాబితా సవరణ కార్యక్రమం - 2024 లో పక్రీయ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోజువారి క్లెయిమ్ లను నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. ఓటర్లు కు సంబంధించిన ఫోటో ఎంట్రీస్, డెమోగ్రాఫికల్ ఎంట్రీస్ ను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఫామ్-7,8 క్లెయిమ్స్, అభ్యంతరాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని తెలిపారు. జిల్లా లోని ప్రతి నియోజకవర్గంలోనూ ఈఆర్వోలు, ఏఈఆర్వోల స్థాయిలోనే ఫామ్-6,7,8 దరఖాస్తుల విచారణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని క్వాలిటీ డిస్పోజల్ వుండాలి అన్నారు. మార్పులు చేర్పులకు సంబంధించిన జనవరి 22 వ తేదీన ఫైనల్ పబ్లికేషన్ జాబితాను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండ రామిరెడ్డి, శ్రీనివాసులు, సూళ్లూరుపేట, గూడూరు ఆర్డీఓ లు చంద్ర ముని, కిరణ్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరుల పాల్గొన్నారు.

## 30న జి టెలివిజన్ లో ఇంద్ర సినిమా

**తిరుపతి, మేజర్ న్యూస్ :**

జీ తెలుగు టెలివిజన్లో ఈనెల 30వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు మెగాస్టార్ చిరంజీవి నటించిన ఇంద్ర సినిమాను ఎనిమిదేళ్ల తర్వాత తిరిగి జీ తెలుగు టెలివిజన్ లో ప్రసారం చేయనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. తిరుపతిలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రసాద్ మాట్లాడారు. తెలుగు టెలివిజన్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ కలిగిన జీ తెలుగు టీవీలో సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోందని చెప్పారు. ఎనిమిదేళ్ల తర్వాత మరోసారి బుల్లితెర ప్రేక్షకులలో అలరించేందుకు ఈ సినిమాలు వేదికగా ఇంద్ర సినిమా ప్రసారం చేయనున్నట్టు పేర్కొన్నారు.

## ఎస్వీయు ఉపకులపతిగా ఆచార్య శ్రీకాంత్ రెడ్డి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయ నూతన ఉపకులపతిగా ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ బుదవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ వి.శ్రీకాంత్ రెడ్డి 1992లో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులుగా సైకాలజీ డిపార్ట్మెంట్లో చేరారు. అసోసియేషన్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ గా పదోన్నతులు పొందారు. శ్రీవెంకటేశ్వర విద్యాలయానికి పిఆర్ఓ గా బాధ్యతలు నిర్వహించారు. సైకాలజీ విభాగాధిపతిగా, బిఓయస్ చైర్మన్ గా పనిచేశారు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి డీన్ అకాడమిక్ అఫైర్స్ గా విజయవంతంగా బాధ్యత నిర్వహించారు. ఆ తర్వాత శ్రీవెంకటేశ్వర సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా పనిచేశారు. 2021-2022 మధ్య ఎస్ వి యు రెక్టార్ బాధ్యతలు నిర్వహించారు. 2022 డిసెంబర్లో పదవీ విరమణ చేసిన వీరిని రాష్ట్ర ఉన్నత విద్యా రెగ్యులేటరీ మానిటరింగ్ కమీషన్ నంబర్ గా ప్రభుత్వం ఎంపిక చేసింది. ప్రస్తుతం అమరావతిలో ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనను శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీకాంత్ రెడ్డి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేస్తున్నారు.

# వణికిస్తున్న విష జ్వరాలు

**- కొన్ని గ్రామాలలో ఇంటిల్ల పాటి బాధితులే**

**- కిటకిటలాడుచున్న ఆసుపత్రులు**




**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

ప్రజలను విష జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. టైఫాయిడ్ జ్వరంతో కూడబలుక్కున్నట్లు ముప్పేట దాడి చేస్తున్నాయి. చౌడేపల్లి మండలం లోని గ్రామీణ ప్రాంతాలు ప్రతి ఇంట్లోనూ దగ్గు, జలుబు, జ్వరపీడితుల సంఖ్య పెరుగుతూ ఉంది. జ్వారాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఇంటిల్లపాది బాధితులు ఉన్నారు. జ్వరంతో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళి అక్కడ అధికం బిల్లులు చెల్లించలేక విలవిల లాడుచున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులో సరైన సౌకర్యాలు లేక సతమతమౌచున్నారు.ఆసుపత్రులకు వెళ్ళలేని వాళ్ళు సొంతంగా మాత్రలు తెచ్చుకొని తింటున్నారు.కొందరు బాలింతలు, వృద్దులు, చిన్న పిల్లలు అధికంగా జ్వరాల భారిన పడుచున్నారర.ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యం అందడం అంతంతమాత్రమే. మరికొన్ని చోట్ల అసలు వైద్యులే అందుబాటులో ఉండటం లేదు.అటువంటి చోట్ల నర్సులే డాక్టర్లుగా పనిచేస్తున్నారు.దీనితో ప్రజలు ప్రాణాప్రాయం తో పట్టణాల్లో ఉండే పెద్దపెద్ద ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి ఒకరిద్దరు చొప్పున జ్వరాల భారిన పడటం తో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. మండలంలో పారిశుద్య లోపానికి ప్రభుత్వ నిర్లక్యం తోడవడంతో జ్వర పీడుతులు మండలంలో అధికమౌచున్నాయి.జ్వరం వచ్చిందంటే చాలు అది ఒకటి రెండు రోజుల తర్వాత టైపాయిడ్, డెంగీగా రూపాంతరం చెందుతుంది.ఇక నైనా అధికారులు, పాలకులు ఈ సమస్య పై స్పందించి ,గ్రామీణ ప్రాంతప్రజలను రోగాలనుండి విముక్తి కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్టాకులో తేడా వస్తే సూపర్ వైజర్లదే బాధ్యత



**పాకాల, మేజర్‌న్యూస్:**

ప్రభుత్వ మద్యం దుకాణాలలోపని చేసే సూపర్ వైజర్లు ప్రతి రోజు నిల్వ గల స్టాకు ను సరిచూసు కోవాలని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ శాస్త్రి సూపర్ వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు. చిత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు మరియు డిపో ఇన్స్ పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు బుధ వారం పాకాల మండలంలోని దామలచెరువు లోగల వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొంత మంది సూపర్ వైజర్లు రోజు స్టాకు ను చూసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నార న్న పిర్యాదులు అందుతున్నాయని అట్టి వారిని గుర్తించి విచా రించి రుజువు అయితే చర్యలు తీసుకోవాలని ఉన్న తాది కారులకు రిపోర్ట్ పంపుతామని ఆయన అన్నారు. బాటిల్ టు బాటిల్ తనిఖీ చేయడం వల్ల సంబంధిత సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయడానికి ఆస్కారం ఉండదన్నారు. నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో ఆయన వెంట వెరిఫికేషన్ ఆఫీసర్లు నాగరాజు, లోకనాథం మరియు సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## ఓం శక్తి అమ్మవారి ఇరుముడి వేడుక

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**



మండలంలోని చారాల గ్రామపంచాయతీలో బుదవారం ఓం శక్తి అమ్మవారి ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ గ్రామానికి చెందిన సుమారు 40 మంది కొద్దిరోజుల క్రితం ఓం శక్తి అమ్మవారి మాలలు ధరించి నిత్యం గంగమ్మ ఆలయ సమీపం లోగల కళ్యాన మండపంలో ఓం శక్తి అమ్మవారి చిత్రప ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించారు.బుదవారం ఉదయం వేకువ జామున ఐదుగంటల నుండి ఇరుముడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇళ్ళనుండి ఇరుముడి పూజా సామాగ్రితో, మేళతాళాలతో ఆడుతూ పాడుతూ అమ్మవారిని ఆవహించుకుంటూ సదరు ఆలయానికి చేరుకున్న భక్తులు ఇరుముడి కట్టుకున్నారు.అనంతరం ప్రాంగణంలో భజనలు చేశారు.భక్తులకు అన్నదానం చేశారు. ఇరుముడి కట్టుకున్న భక్తులు శనివారం ఓం శక్తి అమ్మవారి ఆలయమైన మేల్ మవత్తూరుకు చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోనున్నారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో వచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తామని ఎన్నికల్లో హామీ నెరవేర్చలేదు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తామని గాల్లో వెళ్లారన్నారు. చేస్తామని చెప్పి అది నిషేధించలేదు, మద్యం నాణ్యత లేకపోవడంతో చాలా మంది మృతి చెందారన్నారు. పాదయాత్ర నిర్వహించే సమయంలో జగన్మోహన్ రెడ్డి తల్లి, చెల్లెలు ప్రచారం పాదయాత్రలో వాడుకొని తెలంగాణ రాష్ట్రానికి తరిమేసారని విమర్శించారు.

**బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కో కన్వీనర్గా**

## కోదండపాణి మొదలియార్

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**



-కార్వేటి నగరం పంచాయతీకి చెందిన కోదండపాణి మొదలియార్ బిజెపి ఓబిసి రాష్ట్ర ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నియమితులైన ట్టు ఆయన తెలిపారు. ఈ పదవి అందించిన రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు అయినటువంటి గోపి శ్రీనివాస్ రొంగలకి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు జగదీష్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదండపాణి మొదలియార్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ప్రోగ్రాం కో కన్వీనర్ బిజెపి నాయకులు హర్షం తెలిపారు.

**అంగన్వాడి సమస్యలను వెంటనే నెరవేర్చాలి**

**- ఐఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం**



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**

కార్వేటి నగరం మండల కేంద్రంలో ఐసిడిఎస్ పరిధిలోని మూడు మండలాల అంగన్వాడి సిబ్బంది 16 రోజుల సమ్మెలో ఆయన మద్దతు తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలో గుర్తించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం ఎస్ఆర్ పురం వెదురుకుప్పం మండలాలు చెందిన అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

**జాతీయ స్థాయి వాలీబాల్‌లో ప్రతిభ కనబరచిన చౌడేపల్లి విద్యార్థి**



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగిన 67వ జాతీయ స్కూల్ గేమ్స్ 22నుంచి 26 వరకు ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగినజాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ అండర్ -14 విభాగంలో ఆంధ్రప్రదేశ్ కాంస్య పతకం గెలుచుకున్నారు.ఈ వాలీబాల్ జట్టులో చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వసంతపల్లి నిరంజన్ ప్రతిభ కనబరచడం చాలా సంతోషంగా ఉందని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృదం, మరియు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మండల యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఢిల్లీ బాబు రెడ్డి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**

కార్వేటి నగరం మండలం ఆర్ కె విబి పేట గ్రామానికి చెందిన నేలవాయి ఢిల్లీ బాబు రెడ్డిని కార్వేటి నగరం మండల యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ నియమిస్తూ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం ఆహర్నిలుగా పని చేస్తానని డాక్టర్ థామస్ గెలుపు కోసం శ్రమిస్తానని తెలిపారు.

## డిసెంబరు 28న శ్రీవారి ప్రణయకలహ మహోత్సవం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

శ్రీ వేంకటేశ్వరస్వామివారు తన దేవేరులతో కలిసి పాల్గొనే కలహ శృంగారభరితమైన ప్రణయ కలహ మహోత్సవం డిసెంబరు 28వ తేదీ గురువారం తిరుమలలో జరుగనుంది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం 4 గంటలకు స్వామివారు, అమ్మవార్ల ఉత్సవమూర్తులు బంగారు పల్లకీలపై వేరువేరుగా వైభవోత్సవ మండపం నుండి ఊరేగింపుగా బయలుదేరి శ్రీ వరాహస్వామి ఆలయం వద్ద ఒకరికొకరు ఎదురేగుతారు. ఇక్కడ అర్చకులు స్వామి, అమ్మవార్ల తరపున వేరువేరుగా ఆళ్వారు దివ్యప్రబంధంలోని పాశురాలను స్తుతిస్తారు. ఆ తరువాత అమ్మవార్లు స్వామివారిని నిందాస్తుతి చేసిన అనంతరం ఒకరిపై ఒకరు పూలబంతులను విసరడం, స్వామివారు పుష్పఘాతం నుండి తప్పించుకోవడం వంటి ఆసక్తికరమైన సన్నివేశాలతో ఈ ప్రణయకలహ మహోత్సవం నిర్వహిస్తారు.

## సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులకు బాసటగా జనసేన



**తిరుపతి, మేజర్‌న్యూస్ :**

న్యాయమైన కోర్కెలు తీర్చాలంటూ సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ బాసటగా నిలిచారు. బుధవారం సమ్మె చేస్తున్న ఉద్యోగులందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. అలాగే వారికి అండగా ఉంటామని మాట ఇచ్చారు. జనసేన అండగా నిలవడంపై సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులందరూ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షులు ద్వారా పవన్ కళ్యాణ్ కు తమ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులకు అండగా ఉంటామన్నారు. త్వరలో తమ ప్రభుత్వం రాబోతోందని కచ్చితంగా సమస్యలను పరిష్కరించేందుకు క్రుషి చేస్తామన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, రాయలసీమ మహిళా కోఆర్డినేటర్ ఆకుల వనజ, జిల్లా కార్యదర్శి ఆనంద్, బాబ్జి, బాటసారి, తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, ఉపాధ్యక్షులు పార్థు, లక్ష్మి, నగర ప్రధాన కార్యదర్శి దినేష్ జైన్, రుద్ర కిషోర్ , రాజేష్ ఆచారి, నగర కార్యదర్సులు, చరణ్ రాయల్, కిరణ్ కుమార్, లోకేష్, బాలాజీ, హేమత్, పురుషోత్తం, సాయికుమార్, మనోజ్ కుమార్, గౌస్ బాషా, సీనియర్ నాయకులు చందు, వంశీ, తిరుపతి అర్బన్ అధ్యక్షులు జనసేన సాయి, జనసైనికులు రవి, మోహిత్, ఇంద్ర, బాలాజీ, వీరామహిళలు దుర్గ, వరలక్ష్మి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మంగళంలో రూ.22 లక్షల తుడా నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

**- పనులు పర్యవేక్షించిన తుడా ఛైర్మెన్**

**మంగళం, మేజర్‌న్యూస్:**



అభివృద్దే మా అభిమతం.. ప్రజల కోసం నిరంతరం పరితపిస్తాం.. ప్రజా సంక్షేమమే మా అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్నామని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళం క్వార్టర్స్ పరిధిలో రూ.22 లక్షల తుడా నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సందర్శించారు. నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని గుత్తేదార్లకు సూచించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించే వారికి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులే సమాధానమని స్పష్టం చేశారు. సీఎం జగన్ స్ఫూర్తితో నియోజకవర్గంలో ప్రజావసరాలను గుర్తించి అభివృద్ధి పనులను శరవేగంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. మంగళం పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన పలు అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. ప్రజల నుంచి కూడా అభివృద్ధి పనుల పట్ల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడం పట్ల తుడా ఛైర్మెన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షుడు చిలమంద హరికృష్ణ, సర్పంచ్ వరలక్ష్మీ రాంబాబు, ఎంపీటీసీ లక్ష్మీ గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ ఆఫీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ ఛైర్మన్ - సిబ్బంది పై ఆగ్రహం



**పలమనేరు, మేజర్ న్యూస్:**
పలమనేరు ఎంపిడిఓ ఆఫీస్ ను బుధవారం జడ్పీ ఛైర్మన్ జి. శ్రీనివాసులు ( వాసు) ఆకస్మికంగా సందర్శించి, పలు రికార్డులు (అటెండెన్స్ రిజిస్టర్, సి ఎల్ రిజిస్టర్, మూవ్ మెంట్ )లను తనిఖీ చేశారు.అటెండెన్స్ రిజిస్టర్ నందు సి ఎల్ నమోదు వివరాలు సక్రమంగా నమోదు చేయకపోవడము సి ఎల్ రిజిస్టర్ నందు సెలవులు అప్డేట్ చేయకపోవడాన్ని గమనించిన జడ్పీ ఛైర్మన్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇక మీదట అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించని యెడల సిబ్బందిపై తగుచర్య తీసుకొనబడునని ఎంపిడిఓకు తెలియజేశారు.తదుపరి అందుబాటులో వున్న ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు పై సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట పలమనేరు ఎ.ఎం.సి ఛైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు వెండి మకర తోరణం బహుకరణ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**
ప్రముఖ పుణ్యక్షేత్రం జిల్లాలో గల అమ్మవారి క్షేత్రాలలో దివ్యక్షేతం,అమ్మలగన్న అమ్మ,బోయకొండ గంగమ్మ,కోర్కెలు తీర్చేకల్పవల్లికి నేడు బెంగళూరుకు చెందిన సంజీవ్ అనే భక్తుడు పదకొండు కేజిల దాదాపు పన్నెండు లక్షలు విలువ చేసే వెండి మకర తోరనాన్ని బహుకరించారు.వీరికి దేవస్థాన ఛైర్మన్ నాగరాజ రెడ్డి,కార్యనిర్వాహకాధికారి చంద్రమౌళి,ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించడం జరిగింది.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 16వ రోజు పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి

**పలమనేరు, మేజర్‌న్యూస్:**
పలమనేరు మండలంలో పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిచ్చిన అంగనవాడి వర్కర్లు హెల్పర్స్ ఆఫీసు నందు27తేదీ బుధవారం ఎమ్మెల్యే ఆఫీసు నందు అంగన్వాడీలు 16 రోజులు కూడా నిరసన తెలిపారు ఈ నిరసనకి సిఐటియు సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు గిరిధర్ గుప్తా ఓబుల్ రాజు సుబ్రహ్మణ్యం డివి మునిరత్నం అధ్యక్షన జరిగినది రాష్ట్ర నాయకులు వి ఆర్ జ్యోతి. ఏ యు టి సి శాంతి సిఐటియు భారతి మాట్లాడుతూ...వైయస్సార్ ప్రభుత్వం 2019 న పాదయాత్రలో ఇచ్చిన మాట తెలంగాణ కంటే అదనపుగా జీతం ఇస్తామని చెప్పిన మాట ఏమిటి అంగన్వాడీలు నాలుగున్నర సంవత్సరం నుండి మన ముఖ్యమంత్రి వర్యులు మన అంగనవాడిని సమస్యలు తీరుస్తారని వారు ఓపిగ్గా ఉన్నారు డిమాండ్ పరిష్కరించాలని 25 రోజులు ముందే ముఖ్యమంత్రి గారికి వారు స్పందన లేకుండా పోవడం వలన సమ్మెకు దిగాల్సి వచ్చింది. ఆ తరువాత ఎనిమిదో తేదీన సమ్మె చేస్తామని చెప్పి మరల26వ తేదీకి చర్చలకు పిలిపించి సమస్య పరిష్కరించలేదు అందుకే అంగన్వాడీలు ఈరోజు 16 రోజులైనా సరే సమస్య పరిష్కరించే వరకు 3 తేదీ కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరిక చేశారు ఈరోజు పరిష్కరించకపోతే పోరాడుతున్నారని మీకు ఉద్యమాలు భారీగా చేస్తామని వామపక్షాలు కల్పించుకుని ముందుకు వెళ్తామని పూర్తిగా మద్దతు వారు తెలిపారు దీనికి ఈ సమ్మెకు అన్ని సంఘాలతో కలిపి మరో ఉద్యమం చేస్తామని వారు పిలుపునిచ్చారు. అంగన్వాడి వర్కర్స్ అని హెల్పర్స్ అన్ని మండలాల నుంచి సిఐటియు ఏ యు టి సి ఐ ఎఫ్ టి యు ప్రగతిశీల మొదలగు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# విసిగిపోయాం..! ఈ పాలన మాకొద్దు..!

**- ప్రజాక్షేత్రంలో ప్రజలు ఏకరువు.. !**
**- ఎన్నికలు కోసం ఎదురుచూపులు..**
**- టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**
వైసీపీ పాలనలో విసిగిపోయామని, ఈ పాలనా మాకొద్దు అని.. ప్రజలు ఏకరువు పెడుతున్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. బుధవారం “మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని” “బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి పట్టణం, దాసరి వీధిలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పులివర్తి సుధారెడ్డి ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. వైసీపీ అరాచక పాలనతో ప్రతి ఒక్కరూ విసిగిపోయారని.. మరో మూడు నెలలు అందరూ ఓపిక పడితే టీడీపీ ప్రభుత్వం వస్తుందని పులివర్తి సుధారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, అరాచకాల వల్ల ప్రజలు, యువత ఆగ్రహంగా ఉన్నారని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు రాక, జీవనోపాధి దొరకక రోజురోజుకి నిరుత్సాహ పడుతున్నారని గుర్తు చేశారు. చంద్రగిరిలో టీడీపీ నాయకులపై, ఇతర పార్టీల కార్యకర్తలపై వైసీపీ గంజాయి బ్యాచ్ లు నిరంతరంగా దాడులు చేస్తున్న పోలీసులు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని తన సొంత కంపెనీల మార్చేసి వనరులను దోచేసారని ఆమె తెలిపారు. ఉద్యోగాలు లేక, ఉన్న ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు.

## ఎన్ ఎమ్ ఆర్‌లను తక్షణమే రెగ్యులర్ చేయాలి




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎన్ ఎమ్ ఆర్ లను తక్షణమే రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె రాధాకృష్ణ డిమాండ్ చేశారు. యూనివర్సిటీలోని ఎంఎంఆర్ లను తక్షణమే పర్మినెంట్ చేయాలని విద్యాలయం పరిపాలన భవనం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె రాధాకృష్ణ, గౌరవ అధ్యక్షులు విశ్వనాథం పాల్గొని మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలో ఎన్.ఎం.ఆర్ గా పనిచేస్తున్నారని, కానీ వీరికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోవడం వలన ఎంఎంఆర్ గానే రిటైర్మెంట్ అవు ఉన్నారని వాపోయారు. రిటైర్మెంట్ తర్వాత యూనివర్సిటీ నుండి ఎలాంటి ఆర్థిక పారితోషకం లేనందున వారి కుటుంబ పోషణ పిల్లలను చదివించుకోలేక కుటుంబం గడపలేక చాలా దారుణంగా మారిందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేసే ఎన్ ఎమ్ ఆర్ లను టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని జీవో విడుదల చేసిన ఎస్వీ యూనివర్సిటీలో పాలకమండలి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. 650 మంది ఎన్ ఏం అర్ లను తక్షణమే యూనివర్సిటీ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని కోరారు. రిటైర్మెంట్ తర్వాత 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, యూనివర్సిటీ హెల్త్ సెంటర్లో ఉద్యోగస్తులకు ఎలాంటి మౌలిక సదుపాయాలు అందడం లేదని, హెల్త్ సెంటర్ వద్ద సరైన ట్రీట్మెంట్ మందులు అందడం లేదని' సిబ్బంది కొరత ఉన్నదని యూనివర్సిటీలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. యూనివర్సిటీ పాలకమండలి విసి రిజిస్టర్ కలిసి యూనివర్సిటీలో ఉన్న అన్ని ఇబ్బందులను పూర్తి చేయాలన్నారు. గతంలో ఉన్న విసి కి అనేకసార్లు నిరసన కార్యక్రమాలు చేసి వినత పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికులకి 18 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కరించాలని యూనివర్సిటీ రిజిస్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రిజిస్టర్ స్పందిస్తూ విసి తో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీయూసీ నాయకులు శ్రీరాములు, కే వై రాజా, శివ, రవి ,మహేంద్ర పద్మనాథరెడ్డి, ప్రమీలమ్మ యూనివర్సిటీ వర్కర్స్ రాజశేఖర్ ,సుధాకర్, జాన్ ,హేమగిరి ,వెంకటేష్ ,ప్రసాద్ ,మనికంట కాంట్రాక్ట్ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఎస్వీయులో ఏ పి ఐ సెట్-2023స్పాట్ అడ్మిషన్స్ : డైరెక్టర్ డి. ఓ.ఏ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా ఐ సెట్ – 2023(యం బి ఏ, ఎం సి ఏ) చేరదలచిన విద్యార్థులకు ఉన్నత విద్యామండలి మరో అవకాశం కల్పించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయం పక్షాన ఆచార్య మురళీ ఒక ప్రకటనలో తెలిపారు. యస్వీయూలోని వివిధ కళాశాలల్లో కొన్ని శాఖల్లో వున్న ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేస్తామని చెప్పారు. ఖాళీలను వెబ్సైటులో చూడవచ్చన్నారు. నేటి నుంచి 30 వరకు ఐ సెట్ సర్టిఫికేషన్ వెరిఫికేషన్, స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని తెలిపారు. పైన తెలిపిన తేదీలలో ఇప్పటి వరకు సీట్లు పొందని విద్యార్థులు డిఓఏ కార్యాలయంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్టు చేయాలన్నారు. ఐ సెట్లో ర్యాంకు పొందిన విద్యార్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని, రెండు ఫేజ్ లలో ఐ సెట్ ద్వారా గతంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అనర్హులన్నారు. అలాగే స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన వారికి ఫీ రియంబర్స్ మెంట్ సౌకర్యం వర్తించదని ,ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు ఈ అడ్మిషన్ల ప్రక్రియ కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలను ఖాళీలను వెబ్ సైట్ ద్వారా పొందచ్చని తెలిపారు.

## జనంతో మమేకం.. అంతటా బ్రహ్మరథం..!

**- రూ.7.50కోట్లతో ఐతేపల్లి అభివృద్ధి**
**- చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై పెరుగుతున్న ప్రజాదరణ**
**- అన్నయ్య విజయం కోసం గడపగడపకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:**
“జగనన్న సంక్షేమ జాబితాను చేత బట్టి తన తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును ప్రజలకు గుర్తు చేస్తూ ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ.. తన అన్నయ్య విజయం కోసం ఊరూరా తిరుగుతున్నారు ఎమ్మెల్యే చెవిరెడ్డి బిడ్డ హర్షిత్ రెడ్డి. పెదవులపై నిత్యం చెరగని చిరునవ్వుతో ప్రజలతో మమేకమై ముందుకు నడిచే చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ప్రతి ఇంటా ఆత్మీయ పలకరింపు, హారతులు అందుతున్నాయి. కష్టాలు చెప్పుకునే వారికి ఓదార్పు కల్పిస్తూ, అన్నదాతలకు భరోసా కల్పిస్తూ, చిన్నారులతో చిరునవ్వులు చిందిస్తూ.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నారు. ప్రతి పల్లె, ప్రతి వీధి, ప్రతి ఇల్లు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి స్వాగతం పలుకుతుండగా జనంతో మమేకమైన హర్షిత్ రెడ్డి జగనన్న సంక్షేమ జాబితాను చేతికి ఇచ్చి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. జనం బాధలు వింటూ ఎంత అభివృద్ధి చేసినా ఇంకా చేయాల్సిన పనులు ఎంతో ఉంటుందని దానిని కూడా పూర్తి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చి దగ్గరయ్యారు. ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం చూపడంతో జనం ఆయన వెంటే నడిచేలా చేసుకున్నారు. చంద్రగిరి మండలం ఐతేపల్లి పంచాయతీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ప్రతి గడపలో మహిళలు హారతి పట్టి స్వాగతిస్తుండుగా గ్రామ శివార్లలో అభిమానులు, పార్టీ నేతలు గుమ్మడికాయలు, టెంకాయలతో దిష్టి తీసి తమ అభిమానాన్ని చాటారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల జాబితాను వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు చేతబట్టుకుని వెంట నడవగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా ? లేదా ? అంటూ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి లబ్ధిదారులను ఆరా తీశారు. చివరగా ఐతేపల్లి పరిధిలోని అన్ని గ్రామాల్లో రూ.7.50 కోట్ల మేర నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని హర్షిత్ రెడ్డి గ్రామస్తులకు తెలిపారు.

## రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డికి ఘన స్వాగతం



**రేణిగుంట, మేజర్ న్యూస్:**
రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి విమానాశ్రయం చేరుకున్న ఈయనకు శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, పుష్ప గుచ్ఛం అందించి దుసాలువతో ఘనంగ సత్కరించారు. వీరితో పాటుగా తిరుపతి ఎంపీ గురుమూర్తి ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం గిరిధర్ రెడ్డి, రేణిగుంట పంచాయతీ సర్పంచ్ నగేష్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ వైసీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ యూత్ ప్రెసిడెంట్ ఎంజి రెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి హొటల్ ఎంజీఎం లో పవిత్ర వృక్షాలకు పూజ

**- శ్రీధర్ ఐఏఎస్ దంపతులు**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి బి. శ్రీధర్ ఐఏఎస్ దంపతులు ధనుర్మాస పూజలకి శ్రీకాళహస్తికి విచ్చేసి హొటల్ ఎంజీఎం గ్రాండ్ వెనుక వైపు తోటలో ఉన్న రుద్రాక్ష, బిల్వపత్ర,, ఉసిరి చెట్లుకు ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తో కలిసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి శ్రీకాళహస్తిలో ప్రత్యేకత కలిగిన కలంకారి శాలువాతో సత్కరించి రుద్రాక్ష చెట్ల నుండి సేకరించి పండ్లు నుండి తయారైన 36 రుద్రాక్షలతో కూడిన మాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ ఐఏఎస్ దంపతులు మాట్లాడుతూ శైవ క్షేత్రంలో ఇలాంటి అరుదైన వృక్షాలు ఒకే చోట ఉండడం వాటిని నాటి పోషించి శివ భక్తులకు పూజించే భాగ్యం కలిగించిన ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు వారి కుమారుడు ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఎంజీఎం గ్రూప్ శ్రీకాళహస్తి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఎంజీఎం హాస్పిటల్ మరియు ఎంజీఎం విద్యాసంస్థలు హొటల్ ఎంజీఎం గ్రాండ్ వీటన్నిటిని చాలా చక్కగా నిర్వహిస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.

# నవ సమాజ నిర్మాణం కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**- బిజెపి నేత కోలా ఆనంద్ కుమార్**



వికాసిత్ కార్యక్రమంలో బిజెపి నేతలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సూచనలు మేరకు శ్రీకాళహస్తి అసెంబ్లీ తొట్టంబేడు మండలం కారకొల్లు, కంచనపల్లి, శ్రీకాళహస్తి రూరల్ మండలం ఉడమలపాడు, మంగలపురి, ఏర్పేడు మండలంలోని ఆమందూరు, ఏర్పేడు, రేణిగుంట మండలం వెదుల్లచెరువు, గుతివారిపల్లి పంచాయతీలలో అధికారులు లబ్ధిదారుల కలయికతో "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి మరియు అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ వెనుకబడి ఉండకూడదనేది మన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరే లక్ష్యాన్ని సాధించడంలో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర సహాయపడుతుందని కోలా ఆనంద్ ప్రజలకు వివరించారు. గిరిజన జనాభా మరియు మన దేశంలోని మారుమూల ప్రాంతాలకు నరేంద్రమోదీ గారి సంక్షేమ పథకాలు చేరుకోవడం గురించి విపులంగా వివరించారు. గిరిజనల అభ్యున్నతికి, రైతుల సంక్షేమం కోసం, మహిళల అభ్యుదయం కోరకు, యువతకు ఉపాధి అవకాశాల రూపకల్పనతో కూడిన సేవలను మరింతగా పెరుగుదల కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమని కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, అసెంబ్లీ కో - కన్వీనర్, జిల్లా సెక్రటరీ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, శ్రీమతి కంద్రిగ ఉమ, చాగణం శైలజ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. డి. బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మాజీ జిల్లా సెక్రటరీ లింగారెడ్డి చంద్రశేఖర రెడ్డి, మండలాల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, కునాటి నాగరాజు, ధర్మారెడ్డి బొబ్బిలి రెడ్డి, ఏర్పేడు సర్పంచ్ శివా రెడ్డి, కుప్ప ప్రసాద్, ప్రధానకార్యదర్శిలు కందాటి మునిరాజ, ఆర్కాడు వంశీ, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, మర్ధాల రమేష్, రవీంద్రన్, పల్లం చెంగల్రాయులు, విస్తారకు రామిరెడ్డి, ధర్మయ్య యాదవ్, యుగధర్, కె. ధన రాజ్, చింతం రాజా రాయల్, మర్ధాల రమేష్, పెద్దపాలెం రవి అచ్చారి, కందాటి సుబ్బరామిరెడ్డి, చొక్కాని రవిచంద్ర, పుచ్చకాయల రమేష్ యాదవ్, తానికొండ్ల భరత్, వినోద్, సజ్జ హరీష్, సాయి, కుమార్, శివ, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తొట్టంబేడు మండలంలో జనసేన ఇంఛార్జి వినుత కోటా ఇంటింటికీ ప్రచారం



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం శివనాథపాలెం పంచాయతీలో, తొట్టంబేడు పంచాయతీ శ్రీరామ్ నగర్ కాలనీలో బుధవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదు రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికలల్లో జనసేన - టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్ నాయకులు తోట గణేష్ , పేట చిరంజీవి, కవిత, శారద, మునయ్య జనసైనికులు దినేష్, హేమంత్, శివ, వంశీ , విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆడుతాం ఆంధ్రతో కార్యక్రమం ద్వారా యువకులకు ఉత్సాహం

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**
శ్రీకాళహస్తి పట్టణం 28, 29 వార్డులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆడుదాం ఆంధ్రతో కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత యువతిని యువకులకు క్రీడా సామాగ్రి బ్యాట్లు, వాలీబాల్, వివిధ క్రికెట్ సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం మున్సిపాలిటీ కమిషనర్ ఎం రమేష్ బాబు, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి మధు రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు పానగల్ మురళి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆడుదాం ఆంధ్రతో కార్యక్రమంలో శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్

## జీతాలు పెంచేంతవరకు సమ్మె ఆగదు

**- 16వ రోజుకు అంగన్వాడీలు సమ్మె**

**- ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, అంగన్వాడీ సంఘాలు మధ్య జరిగిన మలి దశ చర్చలు కూడా విఫలమైన నేపథ్యంలో బుధవారం అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్ టీయూ అనుబంధ సంఘాలు అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 16వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఆయన క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు రామిశెట్టి వెంకయ్య అంగన్వాడీలకు మద్దతుగా వచ్చి మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంగన్వాడీల సమస్యలు తాను విన్నానని, ఉన్నానని, పరిష్కరిస్తానని చెప్పి ఇప్పుడు తనకేమీ తెలియదన్నట్లు, తానే మీ చూడటం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఏద్దేవా చేశారు. ప్రభుత్వ పథకాల ప్రచారానికి పెడుతున్న ఖర్చులో కొంత కేటాయించినా అంగన్వాడీల సమస్యలు ఎప్పుడో పరిష్కారమయ్యేవని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలనీ, గ్రాట్యుటీ చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా తనకేమీ తెలియదన్నట్లుగా వ్యవహరించడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించలేమని చెప్పి, మాట వినకుంటే ప్రత్యామ్నాయం చూస్తామని రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కుమార్తె శ్రీపవిత్రా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, గురవయ్య, గంధం మణి, రేవతి, ఐఎఫ్టీయూ నాయకులు భారతి, కల్పన, శోభ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు
విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు,
నారాయణవనం, కెవిబి పురం

# ఘనంగా బి.సి.ఎన్ విద్యా సంస్థల అధినేత పుట్టిన వేడుకలు

**కుప్పం మేజర్ న్యూస్:** కుప్పం బిసియన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త, సేవ ప్రదాత బిసి నాగరాజు జన్మదిన వేడుకలు బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. బీసీ నాగరాజు జన్మదిన వేడుకలు సందర్భంగా బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఎంతోమంది పేదవారి ఆకలిని తీర్చడానికి అన్నదాన కార్యక్రమాలు మరియు రక్తదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా పలు ప్రభుత్వ పాఠశాలలకు క్రీడ సామాగ్రిని మరియు కుట్టు మిషన్లు, పుస్తకాలు వితరణ చేయడం జరిగింది. ప్రతి ఏడాది అనవాతిగా బి సి నాగరాజు పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, పేదలకు, ఎంతోమంది అభాగ్యులకు బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవలను అందిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా ఈ ఏడాది బీసీఎన్ విద్యాసంస్థల్లో ఒకటైన కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తమ చైర్మన్ పై అభిమానంతో ఆయన



చేస్తున్న సేవా కార్యక్రమాల్లో తాము కూడా పాలుపంచుకోవాలని ఉద్దేశంతో 30 యూనిట్ల రక్తదానం చేశారు. అదేవిధంగా బిసియన్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి భద్రత కల్పించాలని ఉద్దేశంతో గ్రూప్ ఇన్సూరెన్స్ కూడా ఆయన కల్పించడం జరిగింది. దానితోపాటు గుడిపల్లి మండలంలోని కస్తూరిబా పాఠశాల విద్యార్థినీలకు వాటర్ గీజర్, కుట్టు మిషను మరియు పరీక్ష సామాగ్రిని అందించడంతోపాటు



తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుకుంటున్న విద్యార్థినిలకు ఎప్పుడు అండగా ఉంటామని విద్య పరంగా ఎటువంటి సహాయం కావాలన్నా తమ విద్యాసంస్థల ద్వారను చారిటబుల్ ట్రస్ట్ ద్వారాను సేవలందిస్తామని బిసియన్ అధినేత బిసి నాగరాజు మరియు ఆయన కుమారులైన వైస్ చైర్మన్ సునీల్ రాజ్ మరియు సీఈఓ సాగర్ రాజ్ తెలిపారు. తమపై తండ్రి స్థానంలో నిలబడి తమకు ఇంతటి సహాయాన్ని అందించిన బిసియన్ విద్యాసంస్థల అధినేతకు అదే విధంగా వారి కుమారులకు కస్తూరిబా పాఠశాల విద్యార్థినిలు మరియు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఎస్ఓ మాధవి మాట్లాడుతూ తమ పాఠశాలకు లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను అందిస్తూ వస్తున్నారని అటువంటి కార్యక్రమాలను తమకు అందిస్తున్న లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ డా. ఎ. మహేష్ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో భాగంగా శెట్టిపల్లి లో ఉన్నటువంటి విక్టరీ డఫ్ అండ్ డం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటుచేశారు . మీసేవ కార్యక్రమాల్లో ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్, కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, కుప్పం నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ విమల, కుప్పం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుప్రియ, కుప్పం పబ్లిక్ స్కూల్ హెచ్ఎం ప్రియా, బిసిఎన్ విద్యాసంస్థల హెచ్వోడీలు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, కుప్పం లయన్స్ క్లబ్ సభ్యులు, లియో ఫ్యూచర్ విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో పర్యాటక అభివృద్ధి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తూ పర్యాటక అభివృద్ధికి దోహదపడాలని టూల్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ చైర్మన్ విజయ్మోహన్ పిలుపు నిచ్చారు. గుజరాత్ టూరిజం, టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఓ ప్రైవేటు హోటల్లో టూర్ ఆపరేటర్స్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పర్యాటకాన్ని పెంపొదించడానికి ఉన్న అవకాశాలను, చేపట్టాల్సిన కార్యచరణపై చర్చించాచు. గుజరాత్ టూరిజం ప్రతినిధి అజిత్కుమార్ శర్మ. మాట్లాడుతూ పర్యాటకం ప్రాశస్తిని, దేశ పురోగతిలో పర్యాటకం వహిస్తున్న పాత్ర గురించి వివరించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాయలసీమ అధ్యక్షుడు కె.వి చౌదరి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నిలపడానికి అందరూ కలసి కట్టుగా నడవాలని కోరారు. ఈ సందర్భంగా టూర్స్ అండ్ ట్రావెల్స్ రాయలసీమ చాప్టర్ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడు కోదండరామ్, సీనియర్ ఉపాధ్యక్షుడుగా అనిల్, ఉపాధ్యక్షులుగా రామూర్తి, ప్రమాద్కుమార్, కార్యదర్శిగా రమేష్ బాబు, సహాయ కార్యదర్శిగా బాస్జీ నియమితులయ్యారు.

## సంస్కృత విశ్వవిద్యాలయంలో మూడవ శాస్త్రార్థగోష్టి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సంస్కృతశాస్త్రాలలో ఉండే శాస్త్రజ్ఞానాన్ని ఆచార్యులకు, పరిశోధకులకు, విద్యార్థులకు తెలియజేయడానికి దశాబ్దాలకాలంగా విశ్వవిద్యాలయంలో మహామహోపాధ్యాయ పట్టాభిరామశాస్త్రి సంస్కృత శాస్త్రవ్యాఖ్యానమాల పేరుతో జరిగే శాస్త్రార్థసంగోష్ఠి మూడవ శాస్త్రచర్చా కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం ప్రముఖ రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో బుదవారం నిర్వహించారు. వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఆర్ క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో ఢిల్లీలోని శ్రీలాల్ బహుదూర్ శాస్త్రి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం అద్వైత-విశిష్టాద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ప్రొఫెసర్ కె.అనంత ఆచార్యులు మాట్లాడుతూ విశిష్టాద్వైత మతంలో తత్వత్రయ విమర్శ అనే అంశంపై మాట్లాడారు. విశిష్టాద్వైతంలో ఏవైతే మూడు తత్వాలను వివరించారో వాటిని ఉదాహరణలతో సహా వర్ణించారు. అనంతరం విశ్వవిద్యాలయం వీసి జియస్ఆర్ క్రిష్ణమూర్తి ఈ అంశంపై ఇతోధికంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విశిష్టాద్వైత వేదాంత విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ చక్రవర్తి రాఘవన్ పాల్గొని ఈ అంశం పైన వివరణ విశిష్టాద్వైతమతం ఔన్నత్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంతటికి సంయోజకులుగా కె.గణపతిభట్, సోమనాథ్ దాస్, విశిష్టాద్వైత విభాగం ఆచార్యులు, విభిన్న విభాగాల అధ్యక్షులు, ఆచార్యులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఏ బిఎస్సి పరీక్ష టైం టేబుల్ ను చూసుకోండి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో బిఏ, బియస్సీ, డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షలు రాసే విద్యార్థులు టైం టేబుల్ ను ఒకసారి సరిగ్గా ఉందా లేదా అన్న విషయాన్ని చూసుకోవాలని ఎస్వీయూ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. నేటి నుంచి ఎస్వీ యూనివర్సిటీలో జరిగే విద్యార్థుల పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు కొన్ని పొరపాటున మధ్యాహ్నం రెండు గంటల నుంచి పడిందని, కానీ ఆ పరీక్ష ఉదయం తొమ్మిది గంటలకి ప్రారంభమై 12 గంటలకు ముగిస్తుందన్నారు. ఈ విషయాన్ని పరీక్షలు రాసే విద్యార్థులు గమనించి కేంద్రాలకు హాజరుకావాలని ఆయన కోరారు

# అంకుర సంస్థలను ఏర్పాటుకై దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

వ్యవసాయ, దాని అనుబంధ రంగాలలో నూతన ఆవిష్కరణలతో అంకుర సంస్థలను ఏర్పాటు చేసుకోదలచిన ఔత్సాహికులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ ఉప కులపతి డా.శారదా జయలక్ష్మి తెలిపారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిధిలోని, తిరుపతిలో నెలకొల్పబడిన అగ్రి ఇంక్యుబేటర్ సంస్థ వారు 7వ బ్యాచ్ ప్రారంభిస్తున్న సందర్భంలో సంబంధింత పోస్టరును బుధవారం
వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా.ఎ.సుబ్బరామి రెడ్డి, సహ పరిశోధనా సంచాలకులు డా.సి.రమణ, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.జి.ప్రభాకర్ రెడ్డి, ఇంక్యుబేటర్ ప్రధాన అధికారి డా.పి.బాల హుస్సేన్ రెడ్డి, బిజినెస్ మేనేజర్ లక్ష్మి తులసి సమీక్షంలో ఆవిష్కరించారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వారి ఆర్.కె.వి.వై రాఫ్తారు పథకం ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతుల సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా విన్నూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలను చేయగల ఔత్సాహికులు విద్యార్హతతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. 2019లో ప్రారంభించి ఇప్పటి వరకూ 6 బ్యాచులను విజయవంతంగా పూర్తి చేసి అందులో 5 బ్యాచులలో ఎంపిక కాబడిన 56 మంది ఔత్సాహికులకు



రూ.4.05 కోట్ల గ్రాంటు మంజూరు కాగా మొదటి విడతగా రూ.2.71కోట్లను పంపిణీ చేశామని సహ పరిశోధనా సంచాలకులు డా.సి.రమణ తెలిపారు. 7వ బ్యాచులో వ్యవసాయం లో కానీ పశుపోషణ లో కానీ చేపలు, రొయ్యల పెంపకం లో కానీ పట్టు సాగులో కానీ, సరఫరా గొలుసు నిర్వహణలో కానీ విలువ ఆధారిత సేవలలో కానీ, ఫుడ్ ప్రాసెసింగ్ లో కానీ, వ్యవసాయ అనుబంధ రంగాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వినియోగం వంటి విభిన్న అంశాలలో విన్నూత్న ఆలోచనలు కలిగిన ఔత్సాహికులకు రెండు విభాగాల క్రింద ఇంక్యుబేటర్ ద్వారా సహకారం అందిస్తామని బాల హుస్సేన్ రెడ్డి తెలిపారు. సంకల్ప్ 2024: రైతాంగ సమస్యలకు పరిష్కారం చూపే సరికొత్త అలోచనలు కలిగి అంకుర సంస్థను ఏర్పాటు చేయదలచిన ఔత్సాహికులకు రెండు నెలల పాటూ శిక్షణ ఇచ్చి కమిటీ ద్వారా ఎంపిక అయిన వారికి రూ.5.00 లక్షల వరకూ ఆర్థిక సహకారం అందిస్తారు. వీరికి రెండు నెలలపాటు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయాలతో పాటూ నెలకు రూ.10000/- భత్యము కూడా ఇస్తారు.

సంవృద్ధి 2024: ఇప్పటికే అంకుర సంస్థ ను ఏర్పాటు చేసుకొని కొద్ది స్థాయిలో వ్యాపారం చేసుకొంటున్న వారు దానిని ఎక్కువ స్థాయిలో అభివృద్ధి, విస్తరణ చేపట్టడానికి రెండు నెలల పాటూ శిక్షణ ఇచ్చి కమిటీ ద్వారా ఎంపిక అయిన వారికి రూ.25.00 లక్షల వరకూ ఆర్థిక సహకారం అందిస్తారు. ఆసక్తి, అర్హత ఉన్నవారు జనవరి 31, 2024 వరకూ %ఴఴ.ఖఅస్త్రతీఖబ-తీఖఎఔజ్.శీతీస్త్ర% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుదారుల అలోచనలు కమిటీ వారు పరిశీలించి ఉత్తమ అలోచనలను ఎంపిక చేసి రెండు నెలల శిక్షణ కు ఎంపిక చేస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం 9441670829 నెంబరులో సంప్రదించవచ్చని సూచించారు.